# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 70 సోమవారం 08-12-2025 పేజీలు : 8 వెల : 5/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క' అంటూ..

# రేవంత్ రెడ్డి సంచలన ట్వీట్



**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పాలన రెండేళ్ల విజయోత్సవ సందర్భంగా.. "నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' తర్వాత మరో లెక్క" అంటూ కీలక ట్వీట్ చేశారు. ఈ రెండేళ్లలో కొలువుల జాతర, సన్నబియ్యం, ఉచిత బస్సు పథకం, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే పథకాలతో సంక్షేమ చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. విజన్-2047 మార్గదర్శక పత్రంతో భారత దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రకటించారు. ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పాలన రెండేళ్లు పూ-ర్తయిన సందర్భంగా ప్రతిష్టాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నేపథ్యంలో కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తమ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి ' తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ' తర్వాత మరో లెక్క" అంటూ రాష్ట్ర భవిష్యత్తుపై తమ మహా సంకల్పాన్ని ప్రకటించారు. తెలంగాణ ప్రజల ఓటుతో అధికారం చేపట్టిన తర్వాత తమ ప్రస్థానం జాతి కోసం.. జనహితం కోసం సాగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలన శిథిలాల కింద ఉన్న నవతరానికి తాము కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామని.. అలాగే రుణభారంతో ఉన్న రైతులకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపామని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతు ఇచ్చి.. వారిని అదానీ, అంబానీల స్థాయిలో వ్యాపార రంగంలో నిలబెట్టామని తెలిపారు. బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్షలను కుల లెక్కలతో కొత్త మలుపులు తిప్పామని, వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకత చేశామని ఉద్ఘాటించారు. విద్య ఒక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణానికి పునాదులు వేసినట్లు.. అలాగే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ రెండేళ్ల సంక్షేమంతో తాము సరిపెట్టలేదని.. స్వతంత్ర భారత ప్రయాణం వందేళ్ల మైలురాయికి చేరే 2047 నాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన మథనంతో 'విజన్-2047' మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబోతున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ వేదికపై #TelanganaRising రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని.. భారత దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మార్చడానికి సర్వం సిద్ధం చేశామని ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా.. సచివాలయాన్ని జాతీయ పతాక కాంతులతో అలంకరించడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రగతి, గౌరవానికి ప్రతీకగా నిలిచింది.

## ప్రచారం స్పీడ్ పెంచిన ఫుట్ బాల్.

2, 3, 4 వార్డులలో ముమ్మర ప్రచారం.,

ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి బల్గూరి స్నేహను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 07 ( గురునాథం జిల్లా బ్యూరో) :-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి బల్గూరి స్నేహ గ్రామంలో రెండు, మూడు, నాలుగు వార్డులలో వార్డు మెంబర్లు మోత్కూరి శ్రీనివాస చారి, ఆత్కూరి స్పందన వీరేష్, పిడమర్తి రమాదేవి వెంకట్రావుల ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి బల్గూరి స్నేహ మాట్లాడుతూ ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు. గ్రామంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి నా వెంట నడుస్తున్నందుకు మీ అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. ప్రచారంలో భాగంగా హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ముచ్చటించారు. ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల శ్రీనివాసరెడ్డి, బండి చిన్న కోటయ్య, అమరబోయిన లక్ష్మయ్య యాదవ్, చామకూరి గురువ-య్య, సానికొమ్ము తరుణ్ రెడ్డి, కొండా ధనమూర్తి, గాయం రవీందర్ రెడ్డి, పిడమర్తి సూర్యనారాయణ, సామ్రాజ్యం, అసానమ్మ, కుమారి, రావిలు, తిరపతమ్మ, సంతోషం, వజ్రమ్మ, లచ్చమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నార





## 7 గ్రామల సర్పంచ్



మోతె మండలంలో 7 గ్రామల సర్పంచ్ పదవులు ఏకగ్రీవంగా కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.

క్రైమ్ కౌంటర్ న్యూస్ మోతే, డిసెంబర్ 07 ( గురునాథం జిల్లా) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండల వ్యాప్తంగా 29 గ్రామ పంచాయతీలకు 7 గ్రామ పంచాయతీ లు రాయికుంట తండా, రాంపురం తండా, విబలాపురం, మమిల్లగుడేం, బల్లు తండా, లాల్ తండా, గోల్ తండా గ్రామాలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంది ఇంకా 9 గ్రామాలు కొద్ది సమయా భావంలో ఏకగ్రీవం కాకుండా జరిగింది. కావున ఏకగ్రీవనికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు నా హృదయ పూర్వక ధన్యాదములు అలాగే మిగిలిన గ్రామలలో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో మంచి మెజారిటీతో గెలిచి మన ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు కి మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గార్లకు బహుమతిగా అందించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కోరుకుంటున్నాం.


మీ కీసర సంతోష్ రెడ్డి.
మోతె మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు.

## దేవాలయంలో మిత్రపక్షాలు బలపర్చిన సర్పంచ్



శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మిత్రపక్షాలు బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక పూజలు.

- కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.
- మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొల్లు పుల్లమ్మ.




క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు. డిసెంబర్ 07 ( చిలుకూరు మండలం రిపోర్టర్):- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామం ఈ రాష్ట్రంలోనే ఉద్యమాల పురిటి గడ్డగా పేరుందిన గ్రామంలో ప్రజలు ఎవరు ఊహించిన విధంగా మన తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు స్థానిక శాసన సభ్యురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం నిరంతరం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కొన్ని వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఇంకా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచాలని దృఢనిశ్చయ-ముతో చిలుకూరు గ్రామంలో ఉన్న పలు రాజకీయ పార్టీలను ( బిఆర్ఎస్ పార్టీ, టిడిపి పార్టీ లను సమన్వయం చేసి గ్రామాభివృద్ధి ధ్యేయంగా వారు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొల్లు పుల్లమ్మ నాగయ్యను ప్రతిపాదించి, నామినేషన్ దాఖలు చేయించి, వారికి కేటాయించిన గుర్తు కత్తెర గుర్తుపై చిలుకూరు గ్రామ పెద్దలు, మేధావులు, విద్యావంతులు, యువకులు, రాజకీయ నాయకులు, వ్యాపా-రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ సహకరించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గ్రామపంచాయతీకి పంపిస్తారని తెలియజేస్తూ మా యొక్క రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాము. మిత్రపక్షాలు బలపరిచిన గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొల్లు పుల్లమ్మ, నాగయ్య.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్



సూర్యాపేట జిల్లా లికోదాడ నియోజకవర్గం మరియు మండలంలో పంచాయతీలు ఏకగ్రీవం. క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 07 ( గురునాథం జిల్లా బ్యూరో )

కోదాడ మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఏకీగ్రం.

1) కూచిపూడిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాసాని సంధ్యారాణి ఏకగ్రీవం.

2) చిమిర్యాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొత్త గురువయ్య ఏకగ్రీవం.

చిలుకూరు మండలం లో 5 గ్రామపంచాయతీలు ఏకగ్రీవయ్యాయి.

1.మాధవ గూడెం .. దాసరాజు వీరబాబు (భారాస) ...

2.శీతల తండా... బానోతు కృష్ణ (కాంగ్రెస్)

3.కొమ్ముబండ తండా... మాలోతు విజయలక్ష్మి (కాంగ్రెస్)...

4 రామచంద్ర నగర్.... పాయిలీ నాగరాజు (కాంగ్రెస్)

5.చెన్నారి గూడెం..మాతంగి నాగేశ్వరరావు..(కాంగ్రెస్)

నడిగూడెం మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

1)బృందావనపురం కంభంపాటి సరిత

2)చాకిరాల చిర్ర రమ్య

3)శ్రీరంగపురం పాటిబండ్ల రుక్మిణి

మునగాల మండలంలో ఒక్క గ్రామ పంచాయతీ ఏకగ్రీవం

1)ఈదులు వాగు తండా బానోత్ పూలమ్మ

అనంతగిరి మండలంలో మూడు గ్రామాలు పంచాయతీలు ఏకగ్రీవం

1)కృష్ణాపురం కత్రం జ్ఞానేందర్

2)పాలవరం భుక్య నారాయణ

3)అజ్మీర తండా శ్రీ విద్య

మోతే మండలంలో ఏడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం.

1)మామిల్లగూడెం, కొరివి నాగమణి.

2) విబులాపురం, గుండ్ల చంద్రకళ.

3) రాంపురం తండా, బానోత్ సత్తమ్మ.

4) లాల్ తండా, తేజావత్ ఆండాలు.

5) భళ్ళు తండా, భ్యూక్య మల్సూర్.

6) గోల్ తండాలో, ధరావత్ భారతి.

7) రావికుంట తండా, భ్యూక్య ఉప్పలయ్య.

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు ఉన్నాయా..



ఢిల్లీ లోక్ అదాలత్ తేదీలో మార్పు చేశారు. మొదట ఈ నెల 13 వ తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆ తర్వాత.. దాన్ని కాస్తా వచ్చే నెల 10వ తేదీకి వాయిదా వేశారు. అయితే డిసెంబర్ 13వ తేదీని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో సాధారణ పని దినంగా ప్రకటించడంతో.. ఈ నేషనల్ లోక్ అదాలత్ కాస్తా వాయిదా వేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు, సహా పలు కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే లోక్ అదాలతో తేదీల్లో ఇటీవల తీవ్ర గందరగోళం తలెత్తుతోంది. కొన్ని చోట్ల ఈనెల 13వ తేదీన లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మొదట ప్రకటన రాగా.. కొన్ని రాష్ట్రాలు అదేమీ లేదని కొట్టిపారేశాయి. లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి.. సోషల్ మీడియాలో వార్తలు వెల్లువెత్తడంతో.. ఆయా రాష్ట్రాలు క్లారిటీ ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీలో మొదట ప్రకటించిన తేదీన కాకుండా.. లోక్ అదాలత్‌కు సంబంధించి సరికొత్త తేదీని ప్రకటించింది. ఇందులో ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసుకోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో తదుపరి జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ తేదీని ఢిల్లీ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ (డీఎస్ఎల్ఎస్ఏ) మార్పు చేసింది. తమ కేసులను పరిష్కరించుకునేందుకు.. వాహనదారులు, పిటిషనర్లు సిద్ధం చేసుకోవడానికి మరింత సమయం లభించింది. నిజానికి డిసెంబర్ 13వ తేదీన జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని కాస్తా.. ఇప్పుడు జనవరి 10వ తేదీన నిర్వహించనున్నారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్ 13వ తేదీని సాధారణ పని దినంగా ప్రకటించడంతో.. జాతీయ లోక్ అదాలత్ తేదీని 2026 జనవరి 10వ తేదీకి మార్చారు. ఈ లోక్ అదాలత్ సెషన్‌లు ఢిల్లీలోని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టు, డెట్ రికవరీ ట్రిబ్యునల్స్, వినియోగదారుల కమిషన్లలో ఏకకాలంలో జరగనున్నాయి. పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్‌లను పరిష్కరించుకోవడానికి ఈ లోక్ అదాలత్ చాలా కీలకమైంది. సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడింగ్, రాంగ్ పార్కింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల కారణంగా నమోదైన కేసులను మాత్రమే ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తారు. ఢిల్లీలోని టిస్ హజారీ, రోహిణి, ద్వారక, సాకేత్, పటియాలా హౌస్, కర్కర్డూమా, రౌస్ అవెన్యూ జిల్లా కోర్టులతో పాటు ఢిల్లీ హైకోర్టు, డెట్ రికవరీ ట్రిబ్యునల్స్, వినియోగదారుల కమిషన్లు, శాశ్వత లోక్ అదాలత్‌లలో కూడా ఈ లోక్ అదాలత్ సెషన్లు జరుగుతాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు.లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసులు జంపింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, పొల్యూషన్ సర్టిఫికేట్లు లేకపోవడం వల్ల చలాన్లు, తప్పు నంబర్ ప్లేట్లు, హెల్మెట్ పెట్టుకోకపోవడం, సీట్ బెల్ట్ ఉల్లంఘనలు వంటి కంపౌండబుల్ నేరాలను మాత్రమే ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు. డ్రంక్ అండ్ డ్రైవ్, యాక్సిడెంట్‌లకు సంబంధించిన తీవ్రమైన కేసులను సాధారణ కోర్టులే పరిష్కరిస్తాయి. లోక్ అదాలత్‌కు హాజరయ్యే ముందు.. వాహన యజమానులు కొన్ని విషయాలను పాటించాల్సి ఉంటుంది. వాహనదారులు పరివాహన్ ఇ-చలాన్ పోర్టల్ లేదా రాష్ట్ర ట్రాఫిక్ పోలీసు వెబ్‌సైట్‌లో పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. ఆ చలాన్లకు సంబంధించి జిరాక్స్ కాపీ, వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వీటితోపాటు ఒక గుర్తింపు కార్డును వెంట ఉంచుకోవడం అవసరం. కోర్టులో ఇప్పటికే కేసు పెండింగ్‌లో ఉన్నవారు.. జనవరి 10వ తేదీ సెషన్ కోసం ఆ కేసులను లిస్ట్ చేయమని సంబంధిత కోర్టు లేదా ట్రిబ్యునల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇంకా కోర్టుకు చేరని కేసులను నేరుగా డీఎస్ఎల్ఎస్ఏకు సమర్పించవచ్చు.

# హైదరాబాద్‌లోని ఆ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు..





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ (తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ )' నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రముఖుల పేర్లతో హైదరాబాద్ రహదారులు.. హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ (ఫ్యూచర్ సిటీ ) లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది. అమెరికా దేశానికి చెందిన ప్రముఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది. గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు. సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నారు. 'రైజింగ్ తెలంగాణ - 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు

# రైల్వే ప్రయాణికులకు భారీ శుభవార్త..

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇండియన్ రైల్వే చర్లపల్లి, హైదరాబాద్ నుంచి మొత్తం 8 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ స్పెషల్ రైళ్లు సోమవారం (రేపు) నుంచి నడవనున్నాయి. ముఖ్యంగా చర్లపల్లి %-% యలహంక, చర్లపల్లి %-% షాలిమార్, చర్లపల్లి %-% హెచ్. నిజాముద్దీన్ మధ్య .. హైదరాబాద్ %-% కొట్టాయం మధ్య ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ రైళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు స్టేషన్ల మీదుగా కూడా ప్రయాణిస్తాయి. ప్రయాణికులు టికెట్ల కోసం ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయాన్ని రైల్వేశాఖ కల్పించింది. రైల్వే ప్రయాణికుల రద్దీని.. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇండియన్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా తెలంగాణలోని చర్లపల్లి, హైదరాబాద్ ప్రధాన కేంద్రాల నుంచి దేశంలోని వివిధ ముఖ్య గమ్యస్థానాలకు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ స్పెషల్ ట్రైన్‌ల ద్వారా ప్రయాణికులకు సులభంగా, సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం లభిస్తుంది. మొత్తం 8 ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో నడవనున్నాయి.



ప్రత్యేక రైళ్ల పూర్తి వివరాలు..
ప్రయాణీకుల సౌకర్యం కోసం రైల్వేశాఖ ప్రకటించిన ప్రత్యేక రైళ్ల వివరాలు.. వాటి ప్రయాణ వేళలు కింద ఇవ్వబడ్డాయి.

చర్లపల్లి %-% యలహంక ..
ఇది చర్లపల్లి నుంచి సోమవారం (రేపు) రాత్రి 10:00 గంటలకు ప్రత్యేక రైలు బయల్దే-రుతుంది. తిరిగి.. యలహంక నుంచి ఈ నెల 9న మధ్యాహ్నం 1:00 గంటలకు చర్లపల్లికి బయల్దేరుతుంది.

చర్లపల్లి %-% షాలిమార్
ఈ ట్రైన్ చర్లపల్లి నుంచి సోమవారం రాత్రి 9:35 గంటలకు షాలిమార్‌కు ప్రత్యేక రైలు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో.. షాలిమార్ నుంచి ఈ నెల 10న మధ్యాహ్నం 12:10 గంటలకు చర్లపల్లికి తిరిగి వస్తుంది.

చర్లపల్లి %-% హెచ్. నిజాముద్దీన్
ఈ ట్రైన్ చర్లపల్లి నుంచి సోమవారం రాత్రి 9:45 గంటలకు న్యూఢిల్లీలోని హెచ్. నిజాముద్దీన్‌కు ప్రత్యేక రైలు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో.. నిజాముద్దీన్ నుంచి ఈ నెల 10న ఉదయం 4:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది.

హైదరాబాద్ %-% కొట్టాయం
ఈ ట్రైన్ హైదరాబాద్ నుంచి సోమవారం రాత్రి 9:50 గంటలకు కేరళలోని కొట్టాయానికి ప్రత్యేక రైలు నడవనుంది. తిరుగు ప్రయాణంలో.. కొట్టాయం నుంచి ఈ నెల 10న ఉదయం 7:45 గంటలకు హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు బయల్దేరుతుంది.

ఏపీ మీదుగా ప్రయాణం, రిజర్వేషన్ సౌకర్యం..
ఈ ప్రత్యేక రైళ్లు కొన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ముఖ్యమైన రైల్వే స్టేషన్ల మీదుగా కూడా ప్రయాణించనున్నాయి. దీని వల్ల ఏపీ ప్రయాణికులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. ప్రయాణికుల సౌకర్యం కోసం రైల్వేశాఖ ఈ ప్రత్యేక రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయాన్ని కల్పించింది. ప్రయాణీకులు తమ టికెట్లను ఆన్‌లైన్‌లో లేదా కౌంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చు. వచ్చే పండుగల సమయంలో ప్రయాణీకుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. రైల్వే అదనపు బోగీలను లేదా మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించే అవకాశం ఉంది. దీని ద్వారా ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

# పగలు రాజకీయం.. రాత్రి గాల్లోకి నిమ్మకాయలు లేపుతూ..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో క్షుద్రపూజలు కలకలం రేగింది. మాజీ సర్పంచ్ అభ్యర్థి నారపోగు నాగరాజు.. ఒక మాంత్రికుడి సాయంతో తాంత్రిక పూజలు చేస్తూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ పూజల్లో భాగంగా అన్నం రాసులపై మాంసం, రక్త తర్పణాలు చేసి, నిమ్మకాయను గాల్లో లేపిన వీడియో వైరల్ అయింది. డబ్బే ధ్యేయంగా మూఢనమ్మకాలు వ్యాపింపజేస్తున్న నాగరాజుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ-స్తులు డిమాండ్ చేస్తున్నారు. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతున్నా.. ప్రజల్లోని మూఢనమ్మకాలు మాత్రం వీడటం లేదు. తాజాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో చోటుచేసుకున్న క్షుద్రపూజల ఘటన ఈ విషయాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక మాజీ సర్పంచ్ అభ్యర్థి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఈ తాంత్రిక పూజలకు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో.. గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అభ్యర్థి నారపోగు నాగరాజు.. పగలు రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ.. రాత్రి సమయాల్లో ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాగరాజు ఒక మాంత్రికుడిని తీసుకొచ్చి ఈ క్షుద్ర పూజలు చేయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పూజల్లో భాగంగా అన్నం రాసులపై జంతువుల మాంసం ఉంచి రక్త త-ర్పణాలు ఇస్తున్నట్లుగా గుర్తించారు.




# గంభీర్ లాంటి కోచ్ జట్టుకు మంచిది కాదు..



ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత జట్టు దారుణ ఓటమిపాలయింది. దాంతో టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్, గంభీర్ భావోద్వేగాలు కోచింగ్‌లో ప్రతిఫలిస్తే జట్టుకు నష్టమని అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికా కోచ్ శుక్రి కాన్రాడ్‌ను మాత్రం ప్రశంసించాడు. సొంతగడ్డపై వరుస టెస్టు సిరీస్‌లలో వైట్ వాష్‌తో అభిమానులు నిరసన తెలిపాడు. బీసీసీఐ మాత్రం గంభీర్ కాంట్రాక్ట్‌ను 2027 వరకు కొనసాగించే అవకాశం ఉందని తెలిపింది. సఫారీ జట్టుతో దారుణ పరాజయం తర్వాత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టీమిండియా ఫ్యాన్స్, మాజీ క్రికెటర్లతో పాటు ఇప్పుడు విదేశీ ఆటగాళ్లు సైతం తమ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దక్షిణాఫ్రికా మాజీ స్టార్ ఏబీ డివిలియర్స్ కూడా ఈ విషయంలో స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించాడు. గంభీర్ ఒక ఎమోషనల్ ప్లేయర్ అని, అతని భావోద్వేగాలు కోచింగ్‌లో కూడా కనిపిస్తే అది జట్టుకు మంచిది కాకపోవచ్చని చెప్పాడు. "నేను గంభీర్‌ను ఆటగాడిగా చాలా భావోద్వేగంతో ఆడే వ్యక్తిగా చూశాను. అలాంటి వ్యక్తి కోచ్ అయితే, అది జట్టుకు కొన్నిసార్లు నష్టమే. అయితే, అతను లోపల ఎలా లీడ్ చేస్తాడో నాకు పూర్తి అవగాహన లేదు. ప్రతి కోచ్ స్టయిల్ వేరు. కొందరు ప్లేయర్లు మాజీ ఆటగాడిని కోచ్‌గా ఇష్టపడతారు, మరికొందరు పూర్తిగా కోచింగ్‌నే కెరీర్‌గా తీసుకున్న వారిని ఇష్టపడతారు" అని డి విలియర్స్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు. గంభీర్‌ను విమర్శించిన డి విలియర్స్ మరోవైపు సౌతాఫ్రికా కోచ్ శుక్రి కాన్రాడ్ ప్రశంసల్లో ముంచెత్తాడు. "కాన్రాడ్ చాలా శాంత స్వభావం గల కోచ్. అతను డేటా, గణాంకాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాడు. అలాగే మంచి సీనియర్ ప్లేయర్ల సపోర్ట్ ఉండటంతో జట్టును బాగా గైడ్ చేస్తున్నాడు. రబాడా, బవుమా, మర్కరమ్ లాంటి వాళ్లు ముందుండి లీడ్ చేస్తున్నారు" అని డివిలియర్స్ పేర్కొన్నాడు. సొంతగడ్డపై జరిగిన చివరి మూడు టెస్టు సిరీస్‌లలో భారత్ రెండు ఓడిపోయింది. న్యూజిలాండ్‌పై 0-3, సౌతాఫ్రికాపై 0-2తో ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ రెండు సిరీస్‌లలోనూ వైట్ వాష్ కావడంతో గువాహటి టెస్టు తర్వాత గంభీర్ డౌన్ డౌన్ అంటూ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ వెంటనే తన భవిష్యత్ బీసీసీఐ చేతుల్లోనే ఉందంటూ గంభీర్ కూడా స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈ విషయమై ఓ బీసీసీఐ అధికారి స్పందిస్తూ గంభీర్ విషయంలో పెద్దగా ఆలోచించేది లేదని, 2027 వరకూ తన కాంట్రాక్ట్ కొనసాగించే అవకాశం ఉందని వెల్లడించారు.

# హిస్టరీ క్రియేట్ చేసిన జస్టిన్ గ్రీవ్స్..



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్స్ 388 బంతులు ఆడి 202 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, నాలుగో ఇన్నింగ్స్‌లో ఆరో స్థానం లేదా అంతకంటే కింద బ్యాటింగ్ చేసి డబుల్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. భారీ లక్ష్యాన్ని ఎదుర్కొని మ్యాచ్‌ను డ్రా చేయడంలో గ్రీవ్స్, షై హోప్, కిమారీ రోచ్ కీలక పాత్ర పోషించారు. చరిత్రలో 500కు పైగా టార్గెట్ ఇచ్చిన డ్రా అయిన టెస్టుల్లో ఇది మూడోది కావడం విశేషం. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో వెస్టిండీస్ ఎవ్వరూ ఊహించని విధంగా ఆడింది. ముఖ్యంగా జస్టిన్ గ్రీవ్స్ ఆటతీరుకు క్రికెట్ లోకం ఫిదా అయింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మొదటి టెస్టులో 531 పరుగుల భారీ లక్ష్యాన్ని ఎదుర్కొన్న కరీబియన్లు 163 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను డ్రా చేసేశారు. ఈ చారిత్రాత్మక డ్రాలో జస్టిన్ గ్రీవ్స్ హీరోగా నిలిచాడు. గ్రీవ్స్ 388 బంతులు ఆడి 202 పరుగులతో నాటౌట్‌గా నిలిచి టెస్టు క్రికెట్ చరిత్రలోనే అరుదైన రికార్డు నెలకొల్పాడు. టెస్టు మ్యాచ్ నాలుగో ఇన్నింగ్స్‌లో ఆరో స్థానంలో లేదా అంతకన్నా కింద బ్యాటింగ్ చేసిన ఆటగాళ్లలో డబుల్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడిగా గ్రీవ్స్ నిలిచాడు. ప్రపంచంలోనే ఈ రికార్డు నెలకొల్పిన మొదటి బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. గతంలో లార్డ్స్ వేదికగా 2023లో జరిగిన టెస్టులో బెన్ స్టోక్స్ 155 పరుగులతో గతంలో ఈ లిస్టులో ఉన్నాడు. విండీస్ స్టార్ బ్యాటర్ షై హోప్ 140 పరుగులతో అద్భుతంగా ఆడి ఇన్నింగ్స్‌కు ప్రాణం పోశాడు. ఐదో రోజు ప్రారంభంలోనే హోప్ అవుట్ అయినా, గ్రీవ్స్ మాత్రం ఆఖరి వరకూ నిలబడ్డాడు. అతనికి కిమారీ రోచ్ సహకరించాడు. రోచ్ కూడా 233 బంతులు ఆడి 58 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ - వెస్టిండీస్ మ్యాచ్ అనంతరం టీమిండియా మాజీ స్పిన్నర్ ఆర్ అశ్విన్ ఎక్స్ వేదికగా విండీస్‌ను ఆకాశానికి ఎత్తాడు. "37కి ఆలౌట్ అయ్యే టీమ్.. గబ్బాలో పింక్ బాల్ టెస్ట్ గెలుస్తుంది..



# రోహిత్-కోహ్లీ మ్యాచ్ విన్నర్స్‌గా నిలిచినా...

## వరల్డ్‌కప్‌లో చోటుపై ఇంకా...?

విరాట్ కోహ్లి - రోహిత్ శర్మ అద్భుత ఫామ్‌లో ఉన్నా, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌లకు అవకాశాలు ఇవ్వాలని కోరుకుంటున్నాడు. దక్షిణాఫ్రికాపై సిరీస్ గెలిచినా, భవిష్యత్ ప్రపంచ కప్ కోసం 20 - 25 మంది ఆటగాళ్లను సిద్ధం చేయాలని గంభీర్ సూచించాడు. గాయపడిన గిల్, అయ్యర్ స్థానంలో వచ్చిన జైస్వాల్, గైక్వాడ్ అద్భుతంగా రాణించి గంభీర్ ప్రయోగాన్ని సక్సెస్ చేశారు. టీమిండియా లెజెండ్రీ బ్యాటర్స్ విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం తన వరల్డ్‌కప్ మెసెజ్‌పై నిలకడగా ఉన్నాడు. కోహ్లి - రోహిత్ హాఫ్ సెంచరీలతో దక్షిణాఫ్రికాపై 2 - 1 తేడాతో సిరీస్‌ను భారత్ కైవసం చేసుకున్నా, గంభీర్ మాత్రం యువ ఆటగాళ్లు యశస్వి జైసా-వ్ల్, రుతురాజ్ గైక్వాడ్ వచ్చిన అవకాశాలను ఇలానే సద్వినియోగం చేసుకోవాలంటూ చెప్పుకొచ్చాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా టూర్‌తో కోహ్లి - రోహిత్ మళ్లీ వన్డేల్లోకి వచ్చారు. ఈ ఆరు మ్యాచ్‌లలో కోహ్లి 107.12 స్ట్రయిక్ రేట్‌తో రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలతో 376 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ కూడా మూడు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీతో 348 పరుగులు చేశాడు. "ఇవ్వాళ వాళ్లు ప్రపంచ స్థాయి ఆటగాళ్లు. వాళ్ల అనుభవం టీమ్‌కి చాలా ముఖ్యం. కానీ వరల్డ్ కప్ ఇంక రెండు సంవత్సరాలు దూరంలో ఉంది. అందుకే కొత్తగా వచ్చే ప్లేయర్స్ అవకాశాలను గట్టిగా పట్టుకోవాలి. వన్డే వరల్డ్ కప్‌కు ఇంకా చాలా టైమ్ ఉంది. ఇప్పుడే యువ ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వడం ముఖ్యము" అంటూ కోహ్లి-రోహిత్‌పై గంభీర్‌ను ప్రశ్నించినప్పుడు ఇలా సమాధానం ఇచ్చాడు. "గైక్వాడ్ తన స్థానానికి భిన్నమైన నెంబర్‌లో ఆడినా, ఒత్తిడిలో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. జైస్వాల్ దగ్గర క్వాలిటీ ఉందని టెస్టుల్లోనే చూశాం. ఇప్పుడు వైట్ బాల్ క్రికెట్‌లో కూడా మంచి భవిష్యత్తు ఉంది. వరల్డ్ కప్ కోసం 20 - 25 మంది ప్లేయర్లను తయారు చేయాలి. కెప్టెన్, వైస్ కెప్టెన్ వచ్చినప్పుడు వాళ్లే స్టార్టర్స్. కానీ జైస్వాల్, గైక్వాడ్ లాంటి వాళ్లు ఎప్పుడైనా ఛాన్స్ వస్తే సిద్ధంగా ఉండాలి" అని గంభీర్ అన్నాడు. టీమిండియా కెప్టెన్ శుభమన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయాలతో సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమయ్యారు. దాంతో బ్యాకప్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో స్థానం దొరికింది. జైస్వాల్ ఓపెనర్‌గా సెంచరీ చేయగా, గైక్వాడ్ సెకండ్ డౌన్‌లో వెళ్లి సెంచరీ చేయడమే కాకుండా కోహ్లితో కలిసి 195 పరుగులు జోడించాడు. దాంతో గంభీర్ ప్రయోగం సక్సెస్ అయింది.

**వరల్డ్‌కప్‌లో చోటుపై గంభీర్ డెసిషన్‌లో నో ఛేంజ్!**

# గబ్బా టెస్టులో ఎదురీదుతున్న ఇంగ్లండ్



యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్‌కు కష్టాలు తప్పట్లేదు. పెర్త్‌లో చేతుల వరకూ వచ్చిన విజయం చేజారిపోయింది. ఇప్పుడు గబ్బాలోనూ అదే పరిస్థితి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసినా ఆసీస్ ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయింది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒంటరి పోరాటంతో జట్టును రెండో ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలోకి తీసుకొచ్చాడు. బెన్ స్టోక్స్, విల్ జాక్స్ జోడీ పోరాడుతూ ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటున్నారు. యాషెస్ సిరీస్ 2025లో ఇంగ్లండ్‌కు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. పెర్త్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో చేతుల్లోకి వచ్చిన విజయం ట్రావిస్ హెడ్ అద్భుత ఇన్నింగ్స్‌తో చేజారిపోయింది. గబ్బా వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో కూడా ఇంగ్లండ్ క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటోంది. తొలి ఇన్నింగ్స్‌లో 334 పరుగుల భారీ స్కోర్ చేసినా.. ఆసీస్ 500కు పైగా పరుగులు చేసి ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో మునిగింది. ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో వచ్చిన ఆధిక్యాన్ని కూడా ఇంగ్లండ్ ఒకానొక దశలో దాటలేక ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ అదే సమయంలో ఇంగ్లండ్ కెప్టెన్ బెక్ స్టోక్స్ ఒంటరి పోరాటంతో ఆ గండాన్ని తప్పించేశాడు. నాలుగో రోజు టీ బ్రేక్ సమయానికి ఇంగ్లండ్ ఆధిక్యంలోకి వచ్చింది. స్టోక్స్‌కి తోడు జాక్స్ కూడా రాణిస్తుండటంతో నిలకడగా ముందుకు వెళ్తోంది. 134/6 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు వికెట్ పడకుండా ఆడుతోంది. తొలి సెషన్‌లో ఆసీస్ పేసర్లను బెన్ స్టోక్స్ , విల్ జాక్స్ దీటుగా ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈ ఇద్దరు ఆటగాళ్లు కలిసి ఇంగ్లండ్‌ను లీడింగ్‌లోకి తీసుకొచ్చారు. టీ బ్రేక్ సమయానికి లీడింగ్‌లోకి వచ్చిన ఇంగ్లండ్, టీ బ్రేక్ తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది. బెన్ స్టోక్స్, విల్ జాక్స్ ఇద్దరూ ఆచితూచి ఆడుతుండటంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 200 పరుగుల మైలురాయిని దాటేసింది. 65 ఓవర్లు ముగిసే సమయానికి ఇంగ్లండ్ 6 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. స్టోక్స్ - జాక్స్ ఇద్దరూ కలిసి 80 పరుగుల పైగా భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ 138, జాక్ క్రాలీ 76 పరుగులు చేయడంతో ఇంగ్లండ్ 334 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా అందరు బ్యాటర్లు రాణించడంతో 511 పరుగులు చేసింది. దాంతో ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగుల ఆధిక్యం లభించింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఇంగ్లండ్ టాప్ ఆర్డర్ మొత్తం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దాంతో 128 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఓనర్‌కి ఇచ్చిపడేసిన గంభీర్..

- టెస్టు సిరీస్ ఓటమి తర్వాత గంభీర్‌పై డీసీ కో ఓనర్ కామెంట్స్
- టెస్టు, వన్డేలకు వేర్వేరు కోచ్‌లు ఉండాలంటూ పార్థ్ జిందాల్ సలహా
- ఎవరి పరిధిలో వారు ఉండాలంటూ చురకలు అంటించిన గంభీర్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తనపై వస్తున్న విమర్శలపై ఎట్టకేలకు నోరు మెదిపాడు. సౌతాఫ్రికా టెస్టు సిరీస్ ఓటమిపై వచ్చిన విమర్శలకు ఘాటుగా స్పందించాడు. ముఖ్యంగా స్ప్లిట్ కోచింగ్ వ్యాఖ్యలపై ఐపీఎల్ ఫ్రాంఛైజీ యజమానిని టార్గెట్ చేస్తూ ఎవరి పరిధిలో వాళ్లుంటే బాగుంటుందని గంభీర్ చురకలంటించాడు. అసలు విషయాన్ని దాచిపెట్టి ఈడెన్‌గార్డెన్స్ పిచ్‌ను విమర్శించడం సరికాదని, కెప్టెన్ శుభమన్ గిల్ లేకపోవడం పెద్ద లోటని గౌతమ్ గంభీర్ అన్నాడు.. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఫైర్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి తర్వాత అందరూ టార్గెట్ చేశారు. దాంతో వన్డే సిరీస్ గెలిచిన తర్వాత తనపై వచ్చిన విమర్శలన్నింటికీ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. ముఖ్యంగా స్ప్లిట్ కోచింగ్ వ్యాఖ్యలపై గంభీర్ డైరెక్ట్ కౌంటర్ అటాక్ ఇచ్చాడు. ఎవరి లిమిట్స్‌లో వాళ్లు ఉంటే బాగుంటుంది అని ఐపీఎల్ ఫ్రాంఛైజీ ఓనర్ టార్గెట్‌గా వ్యాఖ్యలు చేశాడు. దక్షిణాఫ్రికాతో 0-2తో వైట్‌వాష్ అయిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశాడు. "సొంతగడ్డపై ఇంత భారీ పరాజయం ఎప్పుడూ చూడలేదు. రెడ్ బాల్ స్పెషలిస్టులు లేకపోవడంతోనే ఈ ఓటమి వచ్చింది. ఇప్పుడైనా టెస్టులకు ప్రత్యేక కోచ్ కావాలి" అంటూ గువాహటిలో 408 పరుగుల తేడాతో భారత్ ఓడిన తర్వాత పార్థ్ జిందాల్ గంభీర్‌పై తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. విశాఖ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించి 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకున్న తర్వాత గంభీర్ తనపై వచ్చిన విమర్శలపై కౌంటర్ అటాక్ చేశాడు. పార్థ్ జిందాల్ పేరు ఎత్తకుండానే ప్రతి ఒక్కరూ ఎవరి పరిధిలో వాళ్లు ఉండాలంటూ కామెంట్స్ చేశాడు. స్ప్లిట్ కోచింగ్ అంటే రెడ్ బాల్‌కి ఒక కోచ్, వైట్ బాల్‌కి ఒక కోచ్ ఉండాలంటూ చేసిన కామెంట్స్‌పై డైరెక్ట్ ఆన్సర్ ఇచ్చాడు. "మేం టెస్టు సిరీస్ ఓడిపోయిన తర్వాత ఎన్నో విమర్శలు చేశారు. అందులో సగం క్రికెట్‌కు సంబంధించినవే కాదు. ఒక ఐపీఎల్ టీం ఓనర్ కూడా స్ప్లిట్ కోచింగ్ గురించి రాశాడు. మేం ఎవరి డొమైన్‌లోకి వెళ్లం.. వాళ్లు కూడా మా డొమైన్‌లోకి రావొద్దు" అంటూ పార్థ్ జిందాల్‌ను ఉద్దేశించి గౌతమ్ గంభీర్ వ్యాఖ్యలు చేశాడు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్టు రెండున్నర రోజులకే ముగియడంతో ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై విమర్శలు వచ్చాయి. అయితే అందరూ పిచ్ గురించే మాట్లాడుతున్నారు కానీ అసలు విషయాన్ని ఎవరూ చెప్పలేదని గంభీర్ అన్నాడు. నిజాలు చెబితేనే అందరికీ తెలుస్తాయని, ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తాను సాకులు కంటే నిజాలు చెప్పడానికే ఎక్కువ ఇష్టపడతానని చెప్పుకొచ్చాడు. "అసలు విషయాన్ని ఎవ్వరూ చెప్పలేదు. మా కెప్టెన్ శుభమన్ గిల్ ఆ మ్యాచ్‌లో ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా బ్యాట్ చేయలేదు. అతను మాకు మెయిన్ బ్యాటర్. ఇలాంటి జట్టుతో అలాంటి పిచ్‌పై అతను లేకపోవడం భారీ నష్టం. నేను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎప్పుడూ సాకులు చెప్పను. కానీ నిజాలు మాత్రం బయట పెట్టాలి. ట్రాన్సిషన్‌లో ఉన్న జట్టుకు గిల్ లాంటి కెప్టెన్ లేకపోవడం చాలా పెద్ద లోటు" అని గంభీర్ అన్నాడు.








## అఖండ2 కి ఎన్ని కష్టాలో..




నందమూరి బాలకృష్ణ నటించిన భారీ చిత్రం 'అఖండ 2' మరోసారి విడుదల కష్టాల్లో పడింది. డిసెంబర్ 5న విడుదల కావాల్సిన ఈ సినిమా ఫైనాన్షియల్ కారణాలతో వాయిదా పడగా, కొత్త రిలీజ్ డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. మేకర్స్ డిసెంబర్ 25న సినిమాను తీసుకురావాలని భావించినా, ఓవర్సీస్ బయ్యర్లు ఆ తేదీకి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. క్రిస్మస్ సందర్భంగా హాలీవుడ్ సినిమాల పోటీ తీవ్రంగా ఉండటంతో నష్టాల భయం ఉందని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బయ్యర్లతో సమావేశం ఏర్పాటు చేసిన నిర్మాతలు త్వరలోనే కొత్త విడుదల తేదీపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంది. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ' అఖండ 2 ' మరోసారి వాయిదా పడటంతో టాలీవుడ్‌తో పాటు అభిమానుల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న థియేటర్లలోకి రావాల్సిన ఈ సినిమా చివరి నిమిషంలో విడుదల కావడం లేదని ప్రకటించడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. థియేటర్ల వద్ద సంబరాలకు సిద్ధమైన నందమూరి ఫ్యాన్స్‌కు ఇది పెద్ద షాక్‌గా మారింది. ఫైనాన్షియల్ కారణాల వల్లే సినిమా వాయిదా పడినట్లు మేకర్స్ స్పష్టం చేయడంతో పాటు, త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. అప్పటి నుంచి "అఖండ 2 ఎప్పుడు రిలీజ్ అవుతుంది?" అన్న ప్రశ్నే ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. రిలీజ్ వాయిదా వార్త వెలువడిన వెంటనే అభిమానుల నుంచి సంక్రాంతికే సినిమాను విడుదల చేయాలంటూ డిమాండ్లు మొదలయ్యాయి. అయితే మేకర్స్ మాత్రం ముందుగా డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేసినట్లు సమాచారం. కానీ ఇప్పుడు ఆ తేదీపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ఇప్పటికే అనేక తెలుగు సినిమాలు రిలీజ్‌కు సిద్ధంగా ఉండటంతో, మరోసారి పెద్ద సినిమా స్క్రీన్ల కోసం పోటీ పడటం కష్టమనే అభిప్రాయం బలపడుతోంది. ఇదిలా ఉండగా, తాజాగా బయ్యర్ల నుంచి అఖండ 2 రిలీజ్‌పై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు వార్తలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని చూస్తే, క్రిస్మస్ పండుగ రోజున తెలుగు సినిమాలకు పెద్దగా ఆదరణ ఉండదని బయ్యర్లు చెబుతున్నారని సమాచారం. ఆ సమయంలో హాలీవుడ్ చిత్రాలే ఎక్కువగా విడుదలవుతాయని, ప్రేక్షకుల డిమాండ్ కూడా వాటికే ఎక్కువగా ఉంటుందని బయ్యర్లు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అఖండ 2ను డిసెంబర్ 25న విడుదల చేస్తే ఓవర్సీస్‌లో నష్టాలు తప్పవన్న ఆందోళన వ్యక్తమవుతోందట. అంతేకాదు, డిసెంబర్ 25న ఓవర్సీస్‌లో దాదాపు 15 నుంచి 16 సినిమాలు థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉండటం కూడా అఖండ 2కు ప్రతికూలంగా మారే అవకాశముందని బయ్యర్లు అభిప్రాయపడుతున్నట్లు వినిపిస్తోంది. ఇప్పటికే బాలయ్య సినిమా కోసం కొంతమంది చిన్న, మధ్య స్థాయి చిత్రాలు తమ విడుదలను వాయిదా వేసుకున్న పరిస్థితి ఉంది. మరి ఇలాంటి సందర్భంలో అఖండ 2ను అదే రోజున తీసుకురావడం సరైన నిర్ణయం కాదని, అవసరమైతే డిసెంబర్ 12 లేదా మరో అనుకూలమైన తేదీని పరిశీలించాలని బయ్యర్లు సూచిస్తున్నారట. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాతలు త్వరలోనే బయ్యర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని సినీ వర్గాల్లో టాక్. ఆ సమావేశంలో సీజన్, మార్కెట్ పరిస్థితులు, పోటీ చిత్రాలను దృష్టిలో పెట్టుకుని కొత్త రిలీజ్ డేట్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. అయితే 'అఖండ 2' రిలీజ్ సంక్రాంతికి ముందా? లేదా ఆ తర్వాతా? అన్నది వేచి చూడాల్సిన విషయమే. అయితే వరుస వాయిదాలతో అభిమానులు మాత్రం తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తూ, చిత్రబృందం నుంచి స్పష్టమైన ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రాజాసాబ్‌పై 'అవతార్ 3' ఎఫెక్ట్..

ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' చిత్రం ఐమాక్స్ లో విడుదల కావడం లేదు. 'అవతార్ 3' సినిమాతో ఐమాక్స్ కు ఉన్న ఒప్పందం కారణంగా, ప్రభాస్ సినిమాను ఈ ఫార్మాట్ లో ప్రదర్శించలేకపోతున్నామని డిస్ట్రిబ్యూటర్లు తెలిపారు. డి బాక్స్ వంటి ఫార్మాట్లలో మాత్రమే సినిమా అందుబాటులో ఉంటుంది. దీంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి బ్లాక్ బస్టర్ సినిమాల తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి రాబోతున్న చిత్రం 'ది రాజాసాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. తెలుగుతో పాటుగా పలు ప్రధాన భారతీయ భాషల్లో, ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవలే 'రెబల్ సాంగ్' అనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ కూడా షురూ చేశారు. అయితే ఇప్పుడు ఓ విషయంలో ప్రభాస్ అభిమానులకు నిరాశ ఎదురవుతోంది. జనవరి 8న 'ది రాజాసాబ్' సినిమా ఓవర్ సీస్ ప్రీమియర్ షోలు పడబోతున్నాయి. నార్త్ అమెరికా, యూకే, ఓషియానియా దేశాలలో ఈ చిత్రాన్ని ప్రత్యంగిర సినిమాస్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేయనుంది. ఇప్పటికే థియేటర్స్ లిస్ట్ కూడా ఇచ్చారు. అయితే ఈ సినిమాని ఐమాక్స్ ఫార్మాట్ లో రిలీజ్ చేయడం లేదు. డి బాక్స్ ఫార్మాట్లలో మాత్రమే విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని యూఎస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. దీనికి 'అవతార్ 3' సినిమా కోసం కుదుర్చుకున్న ఒప్పందమే కారణమని వెల్లడించింది. జేమ్స్ కామెరాన్ తెరకెక్కించిన 'అవతార్ 3: ఫైర్ అండ్ యాష్' మూవీ ఈ నెల 19వ తేదీన విడుదల కానుంది. అయితే 'అవతార్' మేకర్స్ తో ఐమాక్స్ కి కుదిరిన ఒప్పందం కారణంగా.. నాలుగు వారాల పాటు 'అవతార్ 3' చిత్రాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది. అంటే 2026 జనవరి 15 వరకూ ఈ సినిమాని ఐమాక్స్ లో ఆడించాలి. దీని వల్ల ఇప్పుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' సినిమాని ఐమాక్స్ లో విడుదల చేయలేకపోతున్నామని డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలిపింది.

## 'రాజా సాబ్' సంక్రాంతికి రావడం ఖాయం!




ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'ది రాజాసాబ్'పై మళ్లీ విడుదల వాయిదా పడుతుందనే వార్తలకు నిర్మాణ సంస్థ స్పష్టత ఇచ్చింది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ హారర్ ఫాంటసీ కమర్షియల్ మూవీ జనవరి 9న థియేటర్లలో విడుదలవుతుందని మేకర్స్ మరోసారి ధృవీకరించారు. వీఎఫ్ఎక్స్ పనులు ఆలస్యం అవుతున్నాయనే ప్రచారాన్ని ఖండిస్తూ, డిసెంబర్ 25 నాటికి తొలి కాపీ సిద్ధమవుతుందని తెలిపారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ప్రభాస్‌తో పాటు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజాసాబ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా హారర్ ఫాంటసీ నేపథ్యంతో తెరకెక్కుతున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. భయపెట్టే అంశాలతో పాటు పాటలు, ఫైట్స్, రొమాన్స్ వంటి మాస్ కమర్షియల్ కాన్సెప్ట్‌ను కలబోసి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తుండగా, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా విజువల్ గ్రాండియూర్, వీఎఫ్ఎక్స్ వర్క్ సినిమాకు ప్రధాన బలం కాబోతుందని స్పష్టమైంది. తొలుత డిసెంబర్ 5న 'ది రాజాసాబ్' విడుదల కావాల్సి ఉండగా, ఆ తర్వాత సంక్రాంతికి వాయిదా వేస్తున్నట్లు మేకర్లు అధికారికంగా ప్రకటించారు. జనవరి 9న సినిమాను థియేటర్లలోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. అయితే గత కొంతకాలంగా ఈ సినిమా వాయిదా పడనుందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ పనులు మరింత ఆలస్యమవుతున్నాయన్న ప్రచారం ప్రభాస్ అభిమానుల్లో ఆందోళన కలిగించింది. విడుదల తేదీ దగ్గర పడుతున్న వేళ మరోసారి వాయిదా పడితే నిరాశ తప్పదనే భావన వ్యక్తమైంది. తాజాగా 'అఖండ 2' వాయిదా పడిన నేపథ్యంలో ' ది రాజా సాబ్ 'పైనా రూమర్లు మళ్లీ ఊపందుకున్నాయి. దీంతో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ దీనిపై మరోసారి స్పందిస్తూ ట్వీట్ చేశారు. 'అఖండ 2' వాయిదాపై స్పందించిన ఆయన 'ది రాజా సాబ్' చిత్రంపై జరుగుతోన్న ప్రచారంపై మరోసారి క్లారిటీ ఇచ్చారు. 'విడుదలకు కొద్ది గంటలు ముందు సినిమాలను ఆపివేయడం, దాని వల్ల పరిశ్రమలోని ఎన్నో వర్గాలపై పడే ప్రభావం నిజంగా దురదృష్టకరం. పెద్ద సినిమాలను దృష్టిలో పెట్టుకుని తమ చిత్రాల విడుదల కోసం ఎదురుచూస్తున్న చిన్న నిర్మాతలు, ఆ సినిమాల్లో పనిచేసిన కళాకారులు తదితరులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. 'అఖండ 2' సినిమా విడుదల విషయంలో చోటుచేసుకున్న పరిణామాలు నన్నెంతో కలవరపెట్టాయి. 'రాజాసాబ్' సినిమా విడుదలపై కూడా ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. ఒక సినిమా విడుదలను చివరి నిమిషంలో అడ్డుకునే ప్రయత్నాలు జరగడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి. సినీ పరిశ్రమకు జోక్యం కాదు, నైతికత అవసరం. ఇలాంటి అంతరాయాలు ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాతలు, టెక్నీషియన్లు సహా మొత్తం సినీ వ్యవస్థలో వేలాది మందికి ఉపాధిపై ప్రభావం చూపుతాయి. భవిష్యత్తులో మూడో పక్షాల వల్ల ఇలాంటి చివరి నిమిషం ఆటంకాలు రాకుండా ఉండేందుకు స్పష్టమైన చట్టపరమైన మార్గదర్శకాలను ఏర్పాటు చేయడం అత్యంత అవసరం. 'రాజాసాబ్' విషయానికి వస్తే, ఇప్పటివరకు తీసుకున్న పెట్టుబడులన్నీ అంతర్గత నిధుల ద్వారా పూర్తిగా క్లియర్ చేశాం. మిగిలిన వడ్డీ మొత్తాన్ని కూడా వ్యాపారం ప్రారంభమయ్యేలోపు, త్వరలోనే చెల్లించనున్నాం. 'అఖండ 2', డిసెంబర్లో విడుదలకానున్న మిగతా సినిమాలు, 'రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్', 'భారత మాహాశయకు విజ్ఞప్తి', 'అనగనగా ఒక్కడు', 'నారి నారి మధ్య మురారి', 'జన నాయకన్', 'పరాశక్తి'తో పాటు ఇతర అన్ని సంక్రాంతి సినిమాలు ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అంటూ విశ్వప్రసాద్ ట్వీట్ చేశారు. 'ది రాజా సాబ్' వాయిదా అంటూ వస్తోన్న వార్తలకు విశ్వప్రసాద్ తాజా ట్వీట్‌తో చెక్ పెట్టేశారు.

**పెట్టుబడులన్నీ క్లియర్ చ్టేసేశాం**

## అప్పుడు నోరు జారి ఇప్పుడు పట్టించుకోవద్దంటే ఎలా..

**కాజోల్‌పై మళ్లీ ట్రోలింగ్!**

బాలీవుడ్ నటి కాజోల్ ఓ టాక్ షోలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. "పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి, అవసరమైతే రీన్యువల్ ఆప్షన్ ఉండాలి" అని చెప్పడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్వింకిల్ ఖన్నా ఆమె మాటలకు మద్దతు పలికగా, విక్కీ కౌశల్, కృతి సనన్ మాత్రం తప్పుబట్టారు. విమర్శలు పెరగడంతో కాజోల్ స్పష్టీకరణ ఇస్తూ, "ఇది సరదాగా చెప్పిన మాట మాత్రమే" అని తెలిపింది. ట్వింకిల్ కూడా షో హాస్యమే లక్ష్యమని చెప్పినా, నెటిజన్లు బాధ్యతగా మాట్లాడాలని ఇద్దరికీ హితవు పలుకుతున్నారు. బాలీవుడ్ నటి కాజోల్ ఇటీవల పెళ్లి బంధంపై చేసిన వ్యాఖ్యలు ఆమెను తీవ్ర విమర్శల వలయంలోకి నెట్టిన సంగతి తెలిసిందే. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లో ప్రసారమవుతున్న టాక్ షోలో కాజోల్ మాట్లాడుతూ "పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి. ఇద్దరూ సంతోషంగా లేని పరిస్థితిలో రీన్యువల్ ఆప్షన్ ఉండటం తప్పేంలేదు. నచ్చనివారితో బలవంతంగా జీవించడం ఎందుకు?" అని చెప్పడం పెద్ద వివాదానికి దారితీసింది. ఈ వ్యాఖ్యలు వినగానే స్టూడియోలో ఉన్న ట్వింకిల్ ఖన్నా మద్దతు పలికినా, అతిథులుగా హాజరైన విక్కీ కౌశల్, కృతి సనన్ మాత్రం దీన్ని సరైన ఆలోచన కాదని వ్యతిరేకించారు. ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు కాజోల్‌పై తీవ్రంగా ట్రోలింగ్ మొదలుపెట్టారు.కాజోల్ చేసిన వ్యాఖ్యలు వివాహ బంధం విలువను తగ్గించేలా ఉన్నాయని, ఇలాంటి ఆలోచనలు సమాజానికే ప్రమాదకరమని మండిపడ్డారు. సెలబ్రెటీలు బహిరంగంగా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. తనపై జరుగుతోన్న ట్రోలింగ్‌పై తాజాగా కాజోల్ స్పందించింది. "షోలో సరదాగా జరిగిన చర్చను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. మా సంభాషణలు హ్యూమర్ కోణంలోనే ఉంటాయి. ప్రతి మాటను నిజ జీవిత సలహాగా భావించకండి" అని చెప్పింది. దీనిపై ట్వింకిల్ ఖన్నా కూడా స్పందిస్తూ... "మేం చేసే కామెడీ చిట్‌చాట్ కోసం ప్రతి ఎపిసోడ్ ముందే డిస్క్లైమర్ ఇస్తున్నాం. ఇది పూర్తిగా కామెడీ షో మాత్రమే" అని వివరణ ఇచ్చింది. తమ కామెంట్స్‌పై వివరణ ఇచ్చినా కాజోల్, ట్వింకిల్ ఖన్నాలపై నెటిజన్ల కోపం ఇంకా తగ్గలేదు. ఏదో నోటికొచ్చినట్లు మాట్లాడేసి ఆ తర్వాత సరదా అనడం సెలబ్రెటీలకు బాగా అలవాటైపోయింది. పబ్లిక్‌లో మాట్లాడే మాటలపై కాస్త అదుపు ఉంటే ఇలాంటి పరిస్థితి రాదు కదా, మీ సరదాల కోసం సంస్కృతి, సంప్రదాయాల్ని అవమానించడం ఎంతవరకు కరెక్ట్.. అంటూ ఇద్దరినీ తెగ వాయించేస్తున్నారు. నిజానికి కాజోల్ ఎప్పుడూ ఇలాంటి వివాదాలకి దూరంగా ఉంటుంది. అయితే ఆమె చేసిన కామెంట్స్ ఫ్లోలో వచ్చాయా? లేక స్క్రిప్ట్ ప్రకారం చేసినవా అన్నది పక్కనబెడితే పబ్లిక్ షోలో ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మాత్రం ఆమె ఫ్యాన్స్‌ని కూడా హార్ట్ చేశాయనే చెప్పాలి. ఈ వివాదం ఇంకెంత కాలం కొనసాగుతుందో చూడాలి.






Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com